# ప్రశాంతంగా ప్రారంభమైన గ్రూప్ 3 పరీక్షలు

**బేగంపేట, నవంబరు 17, ప్రభాతవార్త**

రాష్ట్రవ్యాప్తంగా గ్రూప్ 3 పరీక్షలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈరోజు రెండు పేపర్లు, రేపు ఒక పేపర్‌కు పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు పేపర్ 1, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5.30 గంటలవరకు పేపర్ 2కు పరీక్ష జరిగింది. ఉదయం. మధ్యాహ్నం సమయంలో ఎగ్జామ్స్ నిర్వహించారు. అయితే ఎగ్జామ్ రాయాల్సిన అభ్యర్థులు ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు, సాయంత్రం 2.30 గంటల నుంచి అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. పరీక్షా కేంద్రాలకు ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులను అధికారులు ఎగ్జామ్ హాల్‌లోకి అనుమతించలేదు. దీంతో వారు వెనుదిరిగి వెళ్లిపోయారు. నార్త్‌జోన్ పరిధిలోని సికింద్రాబాద్ పీజీ కళాశాల సెంటర్ వద్దకు ఆలస్యంగా వచ్చిన కరీంనగర్‌కు చెందిన మధుసూదన్, రాజేష్, పరుశురాం, పరిగికి చెందిన విష్ణు ఆలస్యంగా రాగా వారిని ఎగ్జామ్ సెంటర్లోకి అనుమతించకపోవడంతో వెనుదిరిగి వెళ్లిపోయారు. బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల సెంటర్‌కు ఆరు మంది అభ్యర్థులు ఆలస్యంగా వచ్చారు. వీరంతా ఒక నిమిషం నుంచి 20 నిమిషాల ఆలస్యంగా ఆయా సెంటర్ల వద్దకు చేరుకోవడంతో అధికారులు లోపలికి అనుమతించలేదు. వీరిలో హయత్‌నగర్‌కు చెందిన ఒక యువతి కాగా కొండంగుల గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు, ఇబ్రహీంపట్నంకు చెందిన వేణుగోపాల్‌తోపాటు మరో ముగ్గురు ఆలస్యంగా రావడంతో లోపలికి అనుమతించలేదు. దీంతో వారు వెనుదిరిగి వెళ్లిపోయారు. నార్త్‌జోన్ పరిధిలో మొత్తం 14 సెంటర్లలో గ్రూప్ 3 పరీక్షలు జరిగాయి. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశ్వారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సెక్షన్ 144 అమలుపరిచారు. నార్త్‌జోన్ డీసీపీ సాధన రష్మి పెరుమాళ్ నేతృత్వంలో బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని గ్రూప్ 3 ఎగ్జామ్ సెంటర్ల వద్ద బేగంపేట ఏసీపీ గోపాల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఇన్స్‌పెక్టర్ చిర్ర రామయ్య ఎస్సైలు జె.నాగరాజు, జయచంద్ర తదితర సిబ్బంది పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేసారు. నార్త్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ జి.శంకరరాజు ఆధ్వర్యంలో ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు.

**ఆలస్యంగా వచ్చిన ఆరుమంది...అనుమతించని అధికారులు**



రామంతాపూర్‌లో గ్రూప్ - 3 పరీక్ష కేంద్రాలను పరిశీలిస్తున్న సిపి సుధీర్‌బాబు తదితరులు

## రామంతాపూర్‌లో...

**ఉప్పల్, నవంబరు 17 ప్రభాతవార్త :**

రామంతాపూర్‌లోని గ్రూప్ 3 పరీక్ష కేంద్రాలను ఆదివారం రాచకొండ సిపి సుధీర్‌బాబు పలువురు పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిపి సుధీర్ బాబు మాట్లాడుతూ ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏడు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారని, అన్ని కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అంతకుముందు రామంతాపూర్‌లోని ఒమెగా డిగ్రీ కళాశాల, రామంతాపూర్ పాలిటెక్నిక్ కళాశాలను సిపి సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. కాగా కొన్ని కేంద్రాల వద్ద ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులను పోలీసులు లోపలికి అనుమతించలేదు. దీంతో అభ్యర్థులు నిరాశతో వెనుతిరిగి వెళ్లిపోయారు. కార్యక్రమంలో సిపితోపాటు ఎస్ఓటి డిసిపి నరసింహారెడ్డి, ట్రాఫిక్ డిసిపి మనోహర్, మల్కాజిగిరి ఎసిపి చక్రపాణి, ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్, ఉప్పల్ సిఐ ఎలక్షన్‌రెడ్డి, ఎస్‌బి సిఐ మన్మోహన్, డిఐ రామలింగారెడ్డి, ట్రాఫిక్ సిఐ లక్ష్మి మాధవి పాల్గొన్నారు.

# ప్రశాంతంగా గ్రూప్ -3 పరీక్షలు

- రామంతాపూర్ పరిధిలో 7 పరీక్ష కేంద్రాలు
- సందర్శించిన రాచకొండ సీపీ సుధీర్‌బాబు




రామంతాపూర్‌లో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పరీక్షా కేంద్రం వద్ద సీపీ సుధీర్‌బాబు

**రామంతాపూర్ :** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో గ్రూప్-3 ఉద్యోగాల భర్తీకి సంబంధించి రామంతాపూర్‌లో ఏర్పాటు చేసిన 7 పరీక్ష కేంద్రాల్లో మొదటి రోజు ఆదివారం పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని అధికారులు ప్రకటించారు. ఈ పరీక్షా కేంద్రాల వద్ద అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

◆ మొదటి రోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పేపర్-1, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 పరీక్షలు నిర్వహించామని అధికారులు పేర్కొన్నారు.

◆ నేడు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-3 పరీక్ష జరుగుతుందని అధికారులు ప్రకటించారు.

◆ రామంతాపూర్ పరిధిలో గ్రూప్-3 పరీక్షల కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 444 అభ్యర్థులకు 155 మంది ప్రిన్స్‌టన్ పీజీ కళాశాలలో 768 అభ్యర్థులకు 23 మంది, వాగ్దేవి డిగ్రీ కళాశాలలో 408 అభ్యర్థులకు 164 మంది, స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో 244 అభ్యర్థులకు 69 మంది, మెగా జూనియర్ కళాశాలలో 384 మంది అభ్యర్థులకు 107 మంది హాజరయ్యారని అధికారులు వివరించారు.

**పటిష్ట బందోబస్తు..**

గ్రూప్-3 పరీక్షల కోసం రామంతాపూర్‌లో ఏర్పాటు చేసిన 7 పరీక్షా కేంద్రాలను రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు సందర్శించి పరిశీలించారు.

సీపీ మాట్లాడుతూ.. ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రామంతాపూర్‌లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఎస్‌ఓటీ డీసీపీ నరసింహారెడ్డి, ట్రాఫిక్ డీసీపీ మనోహర్, మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి ట్రాఫిక్, ఏసీపీ శ్రీనివాస్, ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డి, ఉప్పల్ ట్రాఫిక్ సీఐ లక్ష్మి, మాధవి, ఎస్సైలు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ABN ఆంధ్రజ్యోతి



రామంతాపూర్ పాలిటెక్నిక్ కళాశాలలో గ్రూప్-3 పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు

# గ్రూప్-3 పరీక్షా కేంద్రాలను సందర్శించిన రాచకొండ సి పి సుధీర్ బాబు

**రాచకొండ పరిధిలో 89 సెంటర్ ల్లో మొదలయిన గ్రూప్-3 పరీక్ష.**

**పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు**





**ఉప్పల్, నవంబర్ 17 తెలంగాణ కేసరి**

రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఉన్న గ్రూప్ -3 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాటు చేశామని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు అన్నారు. ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 7 పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసినట్లు, 2680 మంది హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్టు ఆయన తెలిపారు. దీనిలో భాగంగా ఆదివారం ఒమేగా డిగ్రీ కాలేజ్, రామంతపూర్ పాలిటెక్నిక్ కాలేజీను సందర్శించారు. అక్కడి అధికారులకు పలు సూచనలు చేశారు. సీపీతో పాటు ఎస్ఓటి డీసీపీ నరసింహారెడ్డి, ట్రాఫిక్ డీసీపీ మనోహర్, మల్కాజిరి ఏసీపీ చక్రపాణి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఉప్పల్ సీఐ ఎన్. ఎలక్షన్ రెడ్డి, ఎస్బీ సీఐ మన్మోహన్, డీఐ రామలింగారెడ్డి, ట్రాఫిక్ సీఐ లక్ష్మీ మాధవి, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రూప్-3 పరీక్షా కేంద్రాలను సందర్శించిన సిపి

## రాచకొండ పరిధిలో

## 89 సెంటర్ ల్లో మొదలయిన గ్రూప్-3 పరీక్ష



**ఉప్పల్, నవంబర్ 17 (నిఘా న్యూస్):** రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఉన్న గ్రూప్ -3 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాటు చేశామని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు అన్నారు. ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 7 పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసినట్లు, 2680 మంది హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్టు ఆయన తెలిపారు. దీనిలో భాగంగా ఆదివారం ఒమేగా డిగ్రీ కాలేజ్, రామంతపూర్ పాలిటెక్నిక్ కాలేజీని సందర్శించారు. అక్కడి అధికారులకు పలు సూచనలు చేశారు. సీపీతో పాటు ఎస్ఓటి డీసీపీ నరసింహారెడ్డి, ట్రాఫిక్ డీసీపీ మనోహర్, మల్కాజిరి ఏసీపీ చక్రపాణి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఉప్పల్ సీఐ ఎన్.ఎలక్షన్ రెడ్డి, ఎస్బీ సీఐ మన్మోహన్, డీఐ రామలింగారెడ్డి, ట్రాఫిక్ సీఐ లక్ష్మి మాధవి, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రూప్-3 పరీక్షా కేంద్రాలను సందర్శించిన రాచకొండ సీపీ సుధీర్ బాబు



**నవతెలంగాణ-ఉప్పల్**

రాచకొండ కమిషనరేట్ పరిధిలో నిర్వహిస్తున్న గ్రూప్-3 పరీక్ష కేంద్రాలను రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు పరిశీలించారు. ఆదివారం రామంతపూర్‌లోని పలు పరీక్ష కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాచకొండ పరిధిలో 89 సెంటర్లలో నిర్వహిస్తున్న గ్రూప్-3 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు.